
# నేరము – శిక్ష



సుంకర భాస్కరరావు

ఉదయభానుని లేతకిరణాల్లో నల్లగా బూటు మీద అప్పుడే పెట్టిన బ్లాక్‌పాలిష్‌లా మెరిసిపోతుంది ఆ తార్రోడ్డు. ఆ రోడ్డుమీద పరుగెడుతున్న లారీని చూస్తే ఎవరికైనా వెంటనే చేతకాని వాడి చేతిలో చిక్కుబడిన గాలిపటం గుర్తొస్తుంది. అంటే ఆ లారీ డ్రైవింగు చాతకానివాడి చేతిలో పరిగెడుతుంది అని యిట్టే తెలిసిపోతుంది.

లారీచక్రాలు కీచుమని శబ్దం చేశాయి. ఒక్క కుదుపుతో లారీ ఆగింది. అలాగే డ్రైవర్ వెంకటేశ్వర్లు గుండెకూడ ఆగిపోను. రామనాథం అలా ధైర్యంగా నవ్వుతూ చెప్పకపోతే

భయపడకోయ్ వెంకటేశ్వర్లూ. బ్రేక్‌లు సరిగ్గా వున్నాయో లేదో తెలుసుకోవడానికి సడెన్ బ్రేక్ వేశాను. టౌన్‌లో నడిపేటప్పుడు బ్రేకులు సరిగ్గా లేకపోతే ప్రమాదంకదా .. అందుకని అన్నాడు రామనాథం.

ఈ మాటతో వెంకటేశ్వర్లు గుండె మరీ గాబరా పడింది——

రామనాథం ఎంత లారీ ఓనరైనా డ్రైవింగ్ చాతకాని వ్యక్తి. అతను ప్రమాదంలో యిరుక్కోవటమేకాక తననీ ప్రమాదంలోకి యిరికిస్తాడు. రోజులు బాగోపోతే మరికొందరికి కూడా ప్రమాదం ఖాయం-యీాయనే టౌన్‌లో లారీ నడిపితే ఎలాగయినా రామనాథం యింతటితో లారీని తన చేతికిచ్చి ప్రక్కకు తప్పుకుంటేనే యీ ప్రమాదం తప్పుతుంది- అనుకున్నాడు లారీడ్రైవర్ వెంకటేశ్వరు

బాబూ టౌన్‌లో నేర్చుకునేటప్పుడు ఏ వెన్నెల రాత్రిలోనో లారీలాంటి హెవీవెహికిల్‌తో కాక ఏ చిన్నకారుతోనో డ్రైవింగ్ నేర్చుకోవటం మంచిది. ఈ లారీని మీరిప్పుడు టౌన్‌లో నడపటం మంచిదికాదు. ఏవేళప్పుడు ఏమొస్తుందో చెప్పలేం" అన్నాడు వెంకటేశ్వర్లు అనునయంగా.

వెంకటేశ్వర్లూ నీకు ఎవరిమాటమీదానమ్మకం అంతవేగంగా కలగదా. నాకు డ్రైవింగ్ వచ్చేసిందంటే ఎందుకు నమ్మవ్? నువ్వే చూస్తావ్‌గా టౌన్‌లో యీ లారీనే ఎలా నడుపుతానో" రామనాథం చాలా ధైర్యం నమ్మకం పట్టుదలతో అన్నాడు వెంకటేశ్వర్లు తనని మెచ్చుకోవాలన్నట్లు లారీని స్పీడుగా రాష్‌గా పోనివ్వసాగాడు.

వెంకటేశ్వర్లుకి చాలాకోపంవచ్చిందియజమాని మీద. కాని లారీ యజమానిది. అయితే మీయిష్టమొచ్చినట్లు నడుపుకోండి అని దిగిపోదామనుకున్నాడు ముందు. వెంటనే అర్నెల్ల క్రితం (రామనాథం లారీ కొనని క్రితం) తను ఉద్యోగంకోసం ఎన్నిచోట్ల తిరిగిందీ మంచినీళ్ళతో ఎన్నిసార్లు తన కడుపు నింపుకున్నదీ గుర్తొచ్చి తను అనుకున్న పని చేయలేకపోయాడు. నిస్త్రాణంగా కూర్చున్నాడేగాని కళ్ళు రెండూ రామనాథం డ్రైవింగ్‌మీద రోడ్డుమీద ఎర్పుగా కనిపించే జనంమీద నిలిచాయి.

రాను రాను ట్రాఫిక్ ఎక్కువవుతూంది. ఇంతవరకు బాగానే నడిపినా యీ మెయిన్ రోడ్డులో రామనాథం యీ లారీని నడపటం ప్రమాదం అని బలంగా చెప్పటం ప్రారంభించింది వెంకటేశ్వర్లు అంతరాత్మ. తన ప్రయత్నం మానలేకపోయాడు

బాబూ స్పీడు తగ్గించండి. ఆ స్టీరింగ్ నా చేతి కివ్వండి ఇక్కడ ట్రాఫిక్ ఎక్కువగావుంది

ఫర్వాలేదు గాని నువ్వు ధైర్యంగా కూర్చోవోయ్ వెంకటేశ్వర్లూ గట్టిగా చిరాగ్గా అన్నాడు రామనాథం.

ఇంక వూరుకుంటే ప్రమాదం కొనితెచ్చుకోవాలని తాను దిగిపోవడం మంచి దనుకున్నాడు. ముందు జాగర్త ఎప్పుడూ మంచిదనే అమ్మ మాట గుర్తొచ్చింది వెంకటేశ్వర్లుకి

లారీ ఆపండి నేను ఇక్కడ దిగిపోతాను అన్నాడు వెంకటేశ్వర్లు.

"ఏంటోయ్ ఆ భయం నీదేగాని నాదిప్రాణం కాదా కూర్చో అన్నాడు రామనాథం నవ్వుతూ.

లారీ ఆపలేదు స్పీడు ఎక్కువ చేశాడు

లారీని ఆపమన్న వెంకటేశ్వర్లు ఘోష తగ్గలేదు.

ఇంతలో సడెన్‌బ్రేక్స్ పడ్డాయి.

రోడ్డుమీదకి చూసిన వెంకటేశ్వర్లు కళ్ళు తిరిగిపోయాయి భయంతో.

రామనాథం గుండె ఒక్కక్షణం చలనంలేకుండా స్థాణువే అయిపోయింది. వెంటనే కర్తవ్యం గుర్తొచ్చింది.

రామనాథం అసలే లోకజ్ఞానంగల వ్యాపారి.

రోడ్డుమీద లారీ ముందుచక్రంక్రింద ఉన్నవ్యక్తి ట్ కానిస్టేబిల్ చేతిలో స్టాప్ ప్లేట్‌తో.

రామనాథం కళ్ళలో నీటిబానలు ఒలుకుతున్నాయి. వెంకటేశ్వర్లు చేతులు రామనాథం చేతులపై నున్నాయ్. రామనాథం జీరగొంతుక గొప్పగా జీరబోయి దైన్యాన్ని ఒలకబోస్తుంది.

"వెంకటేశ్వర్లూ ఇవి (నీవి) చేతులుకావు. కాళ్ళనుకో నా పరువుకాపాడు. నా కోసం, నా ఒక్కగానొక్క కూతురి బ్రతుకుకోసం నువ్వు యీ పని చేయాలి. నువ్వుకాదంటే యీ కేసులో నేను యిరుక్కోవాలి. కోర్టుకెక్కిన నన్ను నా క్కాబోయే సిదేశంలో చదివిన అల్లుడు నాకు కాదు నా కూతురి పెళ్ళికాదు నా కోసం, నువ్వీ పొరపాటు నీమీద వేసుకో ఈ లారీ నువ్వే డ్రైవ్ చేసావని బ్రేకులు పట్టుకోలేదని చెప్పు. ఎంత ఖర్చయినా నేను నిన్ను విడిపిస్తాను వెంకటేశ్వర్లూ కాదనకు బొంగురుపోయిన వణుకుతున్న గొంతుతో గబగబా గుక్కతిప్పుకోకుండా చెప్పేశాడు రామనాథం.

లారీ డ్రైవరు వెంకటేశ్వర్లు మనసు కరిగిపోవటం ప్రారంభించింది మంచులాగా. తనకు ఉద్యోగం యిచ్చాడు. తన బ్రతుకు నిలబెట్టాడు. ఈ నాడు తను చెప్పినట్లు వినక ప్రమాదంలోచిక్కుకున్నాడు పాపం నేను సాయంచేయకపోతే ఇంకెవరు సాయంచేస్తారు అనుకున్నాడు వెంకటేశ్వర్లు - సరే అందామనుకున్నాడు. కాని ఆగిపోయాడు

అమ్మ చెల్లి సీత ఈ లేనిపోని తగువుని తను నెత్తిన రద్దుకుంటే వాళ్ళ బ్రతుకులు ఏంకాను! ఎలా ??

రామనాథం వెంకటేశ్వర్లు ఆలోచన గ్రహించేశాడు.

వెంకటేశ్వర్లూ నువ్వేం సంకోచించకు మీ అమ్మ, చెల్లిని నేను మా అమ్మ చెల్లెలుకంటే ఎక్కువగా చూసుకుంటాను. వాళ్ళకేలోటూ రానివ్వను. నువ్వు ఈ తగువులోంచి వేగంగా బయటపడగానే నా సొంత ఖర్చుతో నీ చెల్లిపెళ్ళిచేస్తాను ఆ బ్రహ్మాస్త్రంకూడా ఉపయోగించాడు రామనాథం.

చాలా బాగుందనుకున్నాడు వెంకటేశ్వర్లు- తను ఈజీతంతో సీతపెళ్ళి కెలా సంపాయించాలా అని సతమతమయిపోయాడు యిన్నాళ్లూ! దేవుడు యీ

రూపంలో తనని ఆదుకుంటున్నాడు అనుకున్నాడు.

మరేమి ఆలోచించకుండా పోలీస్ ఇన్స్పెక్టర్‌కి ఇచ్చే స్టేట్‌మెంట్‌లో తను డ్రైవ్ చేస్తుండగానే యీ ఘోరం జరిగింది అని చెప్పాడు. దాంతో రామనాథం గుండెదడ ఆగింది.

ఆ కానిస్టేబిల్ చనిపోవటం కారణంగా వెంకటేశ్వర్లుకి జైలుశిక్ష తప్పలేదు. అతనికి శిక్ష తప్పించటానికి రామనాథం ప్రయత్నించలేదు. ఈ విషయం ఆ భాగ్యుడు వెంకటేశ్వర్లు గుర్తించనే లేకపోయాడు.

* * *

రెండేళ్ళు గడిచాయి. వెంకటేశ్వర్లు సత్ప్రవర్తన వలన వెంకటేశ్వర్లుని జైలునుంచి విడుదలచేశారు. పంజరంనుండి బయటపడ్డ పక్షిలా ఎగిరిపోవాలనుకుంటూ ఇంటివైపు ఎగిరిపోవాలనుకున్నాడు. అమ్మను చెల్లెని చూడాలని అతని కళ్ళు ఉవ్విళ్ళూరుతున్నాయి. తను యీ నేరం చేయలేదని అమ్మకూ చెల్లికి చెప్పే వరకు తనకు ఆత్మశాంతి లేదనుకున్నాడు. వాళ్ళను చెప్పకుండా తను యిన్నాళ్ళు వాళ్ళకి దూరమయినందుకు క్షమాపణ చెప్పుకోవాలనుకున్నాడు.

తమ పూరి గుడిసె వుండేచోట లేచిన సరికొత్త మేడని చూడగానే గుండెదడ ఎక్కువయింది. ప్రక్కింటి రామయ్య సీతమ్మ చెప్పిన విషయం వినగానే రామనాథంమీద ఎగదన్నుకొస్తున్న అతని నరనరాన్ని ఆక్రమించటం ప్రారంభించింది. తనే పోలీసుకు చంపినట్లు అనుకొని తనకోసం బెంగతో అమ్మ చచ్చిపోయిందట. ఈ రామనాథం అంతటివాడైనా విజంచెప్పి అమ్మ ప్రాణం కాపాడలేదు. వేరవ ఒంటరిగా వున్న తన చెల్లిని ఆ సీతమ్మని అల్లరిచేయబోతే కృష్ణలో పడి ప్రాణం తీసుకుందట. నా అమ్మని నా చెల్లిని పొట్టను పెట్టుకున్న యీ రామనాథం ఎలా బ్రతుకుతాడు? తనలో అణచి కార్చిచ్చుని రగిల్చిన ఆ దుర్మార్గుడు యింకా బ్రతికి వుండటానికి వీలులేదు. వాడు చావక తప్పదు తన చేతుల్లో.

వెంకటేశ్వర్లు ఆకలితోవున్న బెబ్బులిలా రామనాథం రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఆఫీస్ వైపు దూసుకుపోయాడు.

ఎవరో మీకోసం వచ్చారు అని చెప్తున్న గుమస్తా మాట పూర్తవకుండానే గుమస్తాని త్రోసుకుని కోపంగా వెంకటేశ్వర్లు రామనాథం ముందు నిల్చున్నాడు.

వెంకటేశ్వర్లు అవతారం చూసి ఆగాడ షిప్పి మెంట్ జరిగిన దానికి ఎన్నోరెట్లు ఎక్కువగా భయపడిపోయాడు. బలహీనమైన అతని గుండె తెగిపోయేముందు స్ప్రింగ్‌లా జోరుగా కొట్టుకోసాగింది. మాటాడదామన్నా నోరు పెగల్లేదు.

రామనాథం ఏ నేరం చేయకుండానే నీ మర్యాదకోసం నేను జైలుకెళ్ళాను. అందుకు నాకు నువ్వుచేసిన మేలు యిదా? నా అమ్మా చెల్లిని చంపిన నువ్వు యింకా బ్రతుకుతావా? దేవుణ్ణి ప్రార్థించుకో అంటూ వెంకటేశ్వర్లు రామనాథం మెడచుట్టూ తన చేతులు వేసి బిగించసాగాడు.

తుప్పలా కూలిపోయిన రామనాథం శవం చూసి విస్తు చంపటం యింత తేలికని చెప్పలేదు." అనుకున్నాడు.

గుమస్తా ఫోన్ అందుకుని వచ్చిన పోలీస్‌యిన్స్పెక్టర్‌కి తన రెండు చేతులు యిచ్చి నేనే హత్య చేశాను అన్నాడు వెంకటేశ్వర్లు.

* * *

పన్నారు. లాకప్‌నుంచి విడుదలచేసి వెంకటేశ్వర్లుతో యిన్స్పెక్టర్ యిలా అన్నాడు —

'రామనాథం హార్ట్ వీక్‌నెస్ వలన చనిపోయినట్లు డాక్టర్‌రిపోర్టు వచ్చింది. వాళ్ళ ఫేమిలీడాక్టర్ కూడా త్రాగుడు తగ్గించకపోతే యిలా చనిపోతావని అతన్ని హెచ్చరించారట చాలాసార్లు. నీ మనసులోక అతన్ని చంపా నంటున్నావు. నీ కాండక్ట్ కూడ జైల్ సూపరింటెండెంట్ నుండి తెల్సుకున్నాను. నీవు వెళ్ళిపోవచ్చు. కాస్త విశ్రాంతి తీసుకో.'

వెంకటేశ్వర్లు ఆశ్చర్యపోయాడు. అనుకోని సంఘటన. నేరం చేయకుండా శిక్ష. చేస్తే శిక్ష లేకపోవటమా. నేరము-శిక్ష. నేరముంటే శిక్ష లేదు. శిక్షవుంటే నేరంలేదు — ఇలా ఆలోచిస్తుంటూ ముందుకు నడిచాడు వెంకటేశ్వర్లు.

★

# పరివర్తన

(14 వ పేజీ తరువాయి)

దాగ వున్నవున్నవాడు అందమయినవాడు. అయినప్పటికీ ఈ రెండూ లేని నన్నుచూసి యిప్పుడూ పరిహసించలేదు. లలితా యిలావున్న సంస్కారము మీలో వున్న ఉన్నత ఆదర్శాలు ఎన్ని జన్మలెత్తినా నావంటిదానికి రావు. మీ ఔన్నత్యమే నమ్మ నాకు తెలిపించింది. నేను వెళ్ళి మా వదినను క్షమాభిక్ష వేడుకుంటేకాని నా మనస్సుకు శాంతి కలగదు. త్వరలో ఆపని చేస్తాను.' అని ముగించింది నీరజ.

అప్పటికే ఆమె గొంతు దుఃఖ పూరితమైంది. లలిత వదినవంక చూసింది. ఆమె కళ్ళనుంచి

---

## మానవ లక్షణం

ఇతరులంతా నీవలు బుద్ధిహీనులవాడు
ఒరి తలచి రాలు నవ్వవాన
పిట్టలమని మ్వాసించి
ఆనందించటం మానవలక్షణం.

— శివప్ చంద్రుడు

---

నీళ్ళ ధారలు కడుతున్నాయి. లలిత కుర్చీలోనుంచి లేచి నీరజ కన్నీళ్ళు తన పైటకొంగుతో తుడిచింది. 'ఏడవకు వదినా అందరూ తప్పులు చేస్తారు. కాని అవితెలుసుకొని సరిదిద్దుకొనేవారె వుత్తములు. పశ్చాత్తాపానికి మించిన పరిహారం మరొకటిలేదు. వదినా నిన్ను ద్వేషించి నేనుండలేదు. కాని కొన్ని మాటలు చెపుతాను. ప్రతి స్త్రీ ముందు కోడలయ్యి తరువాత అత్త ఎట్లా అవుతుందో ఆదేవిధంగా ప్రతి యువతీ ఒక యింటికి ఆడపడుచు ఇంకో ఇంటికి కోడలు అవుతుంది. అత్తగారు కూతురుని కోడలిని ఒకేరకంగా చూసుకొంటే కోడలు అత్తను తప్పక ఆదరణీయంగా చూస్తుంది. ప్రతి ఆడపిల్ల వదినను ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చి ఆమెను పవిత్రంగా చూస్తే ఆ వదిన ఆడపిల్లను తన తోబుట్టువులాగా చూసి ఆదరిస్తుంది. అంతేకాని ఒకళ్ళ మనస్సును ఒకళ్ళు కష్టపెడితే వాళ్ళకూడా అలాగే చేయటానికి ఎంతో కాలంపట్టదు. ఒకరినొకళ్ళు విమర్శించే ముందు తమ యోగ్యతలు ఎంతమాత్రమో తెలుసుకొని మరీవిమర్శించాల అన్నిటిలోను ప్రతిభావంతులైనవారు అసలు ఒకరిని విమర్శించరు. వారెప్పుడూ అన్నీ వున్న విస్తరి అణిగి మణిగి వుంటుందని వారు వినయంగానే వుంటారు. ఆడపడుచు ఎప్పుడెప్పుడు వస్తుందా అని వదిన ఎదురుచూడాలి. వదిన గారింటికి వెళ్ళి పదిరోజులుండివస్తే బాగుంటుందని ఆడపిల్ల అనుకోవాలి. ఒకరిని ఒకరు సూటి పోటి మాటలతో బాధించుకుంటుంటే ఇక దీనికి అంతేముంది. అత్తాకోడళ్ళే కాదు. వదినా మరదళ్ళే కాదు వారిలో ఒకరి వస్తువు ఇంకొకరికి చెన్నదిలా వుండాలేకాని దుర్బుద్ధితో చూడరాదు. ఒకరి నొకరు ఇంకొకరికి మాయమాటలు చెప్పి పెటుండాలేకాని అవిరళ ప్రేమాస్తులుగా వుండాలి. వదినా అనవసరంగా నవ్వుకోవటానికి కూడా ఆరకాన్ని ఎవ్వరూ చీకటించకూడదు. అలాంటి ప్రవర్తనను చాలామంది వదిలించుకోవాలి. మాకిప్పటికి అమ్మ ఉత్సాహంతో ధరించి పోయిన పవిత్ర రేఖలు ఒకరి మనస్సు నొప్పించకుండా ఇంకొకరు మెలిగితే ఆ ఇంట ఎలాంటి కలహాలు లేక పువ్వుల హాయిగా రాలుతుంటాయి. వదినా నీవు రేపే మా అన్నయ్యగారింటికి వెళ్ళి మీ వదినను, వదినా నన్ను క్షమించు అని ఆ సౌజన్య మూర్తిని అర్థించు. ఆమె చల్లని ఆశీస్సులు పొందినా నీవు వచ్చిన తరువాతనే నేను ఢిల్లీ కి వెళతాను. ఆమాటే అమ్మకు వ్రాస్తాను. నీవు వచ్చేదాకా అన్నయ్య లను చూడగలను. అప్పుడే నీమనసు కుదుట పడుతుంది. త్వరలో నీకు ఆరోగ్యము చిక్కుతుంది' అంది లలిత. 'తప్పక రేపే వెడతా నమ్మా' అంది నీరజ.

★